రామారెడ్డి రంగ చెరువుకు గండి

- ఏడాదిన్నర క్రితం రూ.4 లక్షల నిధులతో చెరువు అలుగు నిర్మాణం
- నాణ్యతతో నిర్మించకపోవడం వల్లే చెరువుకు గండి
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు
- గండిని సొంతంగా పూడ్చడానికి రైతుల యత్నం
- చెరువు కింద 270 ఎకరాల సాగుభూమి


రంగ చెరువు గండిని పూడుస్తున్న రైతులు

రామారెడ్డి(ఎల్లారెడ్డి): రామారెడ్డిలోని రంగ చెరువుకు గండి పడి చెరువులోని నీళ్లన్నీ ఖాళీ అవుతున్నాయి. చెరువు ఖాళీ అయితే రబీలో సాగుకు కష్టమవుతుందని భావించిన రైతులు తలా రూ.10 వేలు జమ చేసుకొని ప్రొక్లెయిన్ సాయంతో ఇసుక సంచులు తెచ్చుకొని గండిని పూడ్చే ప్రయత్నం 4 రోజుల నుంచి చేస్తున్నారు. చెరువు ఖాళీ అయితే రబీ సీజన్‌లో బోరుబావులు ఎత్తిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు ఎంత ప్రయత్నం చేసినా రంగ చెరువు అలుగు దగ్గర గండి పూర్తిగా పూడ్చడం సాధ్యం కావడం లేదు. ఇప్పటి వరకు రూ.2 లక్షలకు పైగా ఖర్చు చేసినట్లుగా రైతులు చెబుతున్నారు. చెరువు కింద సుమారు 270 ఎకరాల వరకు ఆయకట్టు భూమి ఉంది.

నిర్లక్ష్యంగా పనులు..

ఏడాదిన్నర క్రితం రూ.4 లక్షల నిధులతో రంగ చెరువు అలుగును నిర్మించారు. పనుల్లో నాణ్యత లేకపోవడంతో అలుగు దగ్గర గండి పడింది. దీనిపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు రైతులు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. తమ దగ్గర నిధులు లేవని, మీరే మరమ్మతులు చేయించుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలికంగా ఇసుక సంచులతో పూడ్చిన గండి చెరువులో ఉన్న నీళ్లను పూర్తిస్థాయిలో అడ్డుకోవడం లేదని, అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా పనులు చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు అలుగు దగ్గర పడిన గండి మరమ్మతులకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

నాణ్యతతో నిర్మించలేదు



గతంలో ఈ చెరువుకు అలుగు లేదు. ఏడాదిన్నర క్రితం అలుగును నిర్లక్ష్యంగా నిర్మించారు. అలుగుకు సపోర్టింగ్‌గా పిల్లర్లు వేయకపోవడం.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా చెరువుకు గండి పడింది.

– లింగాల నర్సాగౌడ్, రైతు, రామారెడ్డి

ఇష్టానుసారంగా పనులు..



అలుగు నిర్మాణ పనుల్లో నాణ్యత లేదు. ఇష్టానుసారం పనులు చేయడంతోనే చెరువుకు గండి పడింది. అధికారులు పట్టించుకోవడం లేదు. ఒక్కో రైతు తలా రూ.10 వేలు ఖర్చుపెట్టి గండిని పూడ్చే ప్రయత్నం నాలుగు రోజుల నుంచి చేస్తున్నాం.

– గంగారెడ్డి, రైతు, రామారెడ్డి

క్లుప్తంగా

మైక్‌సెట్ వితరణ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): పోచారం గ్రామంలో గల హనుమాన్ మందిరానికి మాజీ సర్పంచ్ కలాలి నర్సాగౌడ్ అలారం మైక్‌సెట్‌ను విరాళంగా అందజేశారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అలారం మైక్‌సెట్‌లో ప్రతి గంటకు అలారంతోపాటు వివిధ రకాల శ్లోకాలు వస్తాయని చెప్పారు. సుమారు రూ.45వేల విలువ గల అలారం మైక్‌సెట్‌ను వితరణ చేసిన మాజీ సర్పంచ్ నర్సాగౌడ్‌ను గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాబూరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలను గౌరవించాలి



బాన్సువాడ రూరల్: గ్రామాలు, పట్టణాల్లో నెలకొల్పిన మహనీయుల విగ్రహాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని బాన్సువాడ డీఎస్పీ విఠల్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపేట్‌లో ఇటీవల దుండగుల చేతితో స్వల్పంగా ధ్వంసమైనన అంబేడ్కర్ విగ్రహానికి మరమ్మతుల అనంతరం శుక్రవారం దళితనాయకులు, గ్రామస్తులతో కలిసి పాలాభిషేకం చేసి మాట్లాడారు. విగ్రహాల జోలికి వస్తే ఎంతటివారికైనా కఠిన శిక్ష తప్పదన్నారు. దళితనాయకులు మైశయ్య, ప్రశాంత్, మన్నె సాయిలు, గైని రవి, మల్లూర్ సాయిలు, కుమ్మరిరాజు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



బాన్సువాడ రూరల్: కామారెడ్డి జిల్లా కోర్టులో శనివారం నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని బాన్సువాడ కమ్యూనిటీ మీడియా ప్రతినిధులు కోరారు. రక్తదాన శిబిరాన్ని తెలంగాణ హైకోర్టు జడ్జి నర్సింగారావు ప్రారంభించి రక్తదాతలకు అభినందన పత్రాలు అందజేస్తారన్నారు. అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రతినిధులు అయ్యాల సంతోష్, ఎర్వాల రామకృష్ణారెడ్డి, అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కోమట్‌పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రమేశ్‌గౌడ్



లింగంపేట(ఎల్లారెడ్డి): కోమట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రమేశ్‌గౌడ్‌ను ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దీన్, నాయకులు దశరథ్‌నాయక్, ఎల్లమయ్య, కొడరవి, భాస్కర్‌గౌడ్, నాగరాజు, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు అభినందనీయం

కామారెడ్డి అర్బన్: తమ విజ్ఞప్తుల మేరకు కొత్త బస్‌స్టేషన్ ఎదుట పోలీసులు ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని కాకతీయనగర్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు డీవీఎల్ఎన్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త బస్‌స్టేషన్ ట్రాఫిక్ సిగ్నళ్లతో వాహనదారులతో పాటు రోడ్డు దాటే వృద్ధులు, స్కూల్ పిల్లలకు ఎంతో సౌకర్యంతోపాటు ప్రమాదాలు తగ్గే అవకాశం ఏర్పడిందన్నారు.

పోచారంను విమర్శిస్తే ఊరుకోం

బాన్సువాడ: బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం బాన్సువాడలోని పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో వారు మాట్లాడుతూ.. బాన్సువాడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, గురువినయ్, ఎజాస్, మోహన్ నాయక్, నర్సన్నచారి తదితరులు న్నారు.

వర్షాలకు అధ్వానంగా మారిన రోడ్లు


గాంధారి-రాంలక్ష్మణ్‌పల్లి రోడ్డు


గాంధారి-దుర్గం రోడ్డు

గాంధారి(ఎల్లారెడ్డి): మండల పరిధిలోని పలు గ్రామీణ రోడ్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతలు పడి అధ్వానంగా మారాయి. గాంధారి నుంచి రాంలక్ష్మణ్‌పల్లికి వెళ్లే రోడ్డులో ప్రతీ 50 మీటర్లకు నాలుగైదు ఏర్పడ్డాయి. అలాగే గాంధారి నుంచి గుజ్జుల్ తండా మీదుగా దుర్గం, బీర్మల్ తండా వెళ్లే రోడ్డు గుంతలతో దర్శనమిస్తోంది. ఈ రోడ్లలో ప్రయాణం నరకంగా మారిందని, త్వరగా మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

పెద్దకొడప్‌గల్(జుక్కల్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శుక్రవారం మండలంలోని జాతీయ రహదారి–161 సర్వీస్ రోడ్డును వరద నీరు ముంచెత్తింది. రోడ్డు పూర్తిగా చెరువులా మారింది. సోయా, పత్తి పంటలు మరోమారు నీట మునిగాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సర్వీస్ మీదుగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.


పెద్దకొడప్‌గల్‌లో సర్వీస్ రోడ్డుపై నిలిచిన వరద నీరు

ఎన్నికల నిర్వహణపై అవగాహన ఉండాలి


గోపాల్‌పేట్‌లో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇస్తున్న శిక్షకులు అశోక్


మీసాన్‌పల్లి రైతు వేదికలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని నాగిరెడ్డిపేట ఎంపీడీవో లలితకుమారి సూచించారు. నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేట మోడల్ స్కూల్‌లో శుక్రవారం ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నికల నిర్వహణపై ఏమైనా సందేహాలుంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అనంతరం శిక్షకులు అశోక్ ఎన్నికల నిర్వాహణపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు.

ఎల్లారెడ్డిరూరల్: స్థానిక సంస్థల ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో ప్రకాష్ అన్నారు. శుక్రవారం మీసాన్‌పల్లి రైతువేదికలో పీవో, ఏపీవోలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతి గ్రామంలో సక్రమంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు.

గాంధారి(ఎల్లారెడ్డి): స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం మండల పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులకు స్థానిక రైతు వేదిక భవనంలో శుక్రవారం శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు. అవకతవకలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించినట్లు చెప్పారు. 96 మంది ప్రిసైడింగ్ అధికారులకు గాను 92 మంది హాజరైనట్లు తెలిపారు. ఎంఈవో శ్రీహరి, టీవోటీలు స్వామి, శ్రీహరి పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా నిర్వహించాలి

దోమకొండ: స్థానిక సంస్థల ఎన్నికలను అధికారులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు స్థానిక సంస్థల ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి జ్యోతి, ఎంఈవో విజయ్‌కుమార్, మండల శిక్షణ అధికారులు నర్సయ్య, నర్సింలు, శర్మ తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే కాలేజీ అభివృద్ధి


గాంధారి జూనియర్ కాలేజీలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం


బిచ్కుందలో.. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శంకర్


తాడ్వాయిలో.. ప్రిన్సిపల్ యూసుఫ్ హుస్సేన్

గాంధారి(ఎల్లారెడ్డి): తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే మన జూనియర్ కాలేజీ అభివృద్ధి చెందుతోందని, విద్యాప్రమాణాలు, విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరుగుతుందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం అన్నారు. శుక్రవారం కాలేజీలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి కాలేజీ అభివృద్ధి, సదుపాయాల గురించి చర్చించినట్లు తెలిపారు.

బిచ్కుంద(జుక్కల్): బిచ్కుంద జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రులతో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శంకర్.. విద్యాప్రగతి, క్రమశిక్షణ, హాజరు తదితర అంశాలపై చర్చించారు. తమ పిల్లలు ప్రతి రోజు కళాశాలకు వెళ్తున్నారా, చదువులో పురోగతి సాధించారా అని తల్లిదండ్రులు తెలుసుకొని ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కళాశాలలో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత విఠల్‌రెడ్డి తెలిపారు. అధ్యాపకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి): ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు ప్రతిరోజూ కళాశాలకు వచ్చేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ యూసుఫ్ హుస్సేన్ అన్నారు. తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కంపోస్ట్ షెడ్‌కు మరమ్మతులు జరిగేనా?


అంజని గ్రామ శివారులో కూలిన కంపోస్టు షెడ్డు

పెద్దకొడప్‌గల్(జుక్కల్): అంజని గ్రామ శివారులో నిర్మించిన కంపోస్టు షెడ్డు నిర్మాణం బలహీనంగా ఉండడంతో రెండు నెలల క్రితం ఈదురుగాలులకు కుప్పకూలిపోయింది. నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో షెడ్డు శిథిలమైపోతోంది. కంపోస్టు షెడ్డు మొత్తం పచ్చిగడ్డి మొలిచింది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

చాకలి ఐలమ్మ తరతరాలకు ఆదర్శం

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్


నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

కామారెడ్డి టౌన్: బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ముందు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతీక అని, బహుజన సమాజానికి పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలని కొనియాడారు. అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్‌నాయక్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన, రజక సంఘాల నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

బానిసత్వాన్ని బద్దలు కొట్టిన ఐలమ్మ

- ఎస్పీ రాజేష్ చంద్ర


నివాళులర్పిస్తున్న ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి టౌన్: బానిసత్వాన్ని బద్దలుకొట్టి సమాజానికి చైతన్యం అందించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ అని కొనియాడారు. అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, ఆర్ఐలు నవీన్, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ


బాన్సువాడలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వ్యవసాయ సలహాదారు పోచారం


బిచ్కుందలో జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత మల్లికార్జునప్ప షెట్కార్


రాజంపేటలో..


తాడ్వాయి మండల కేంద్రంలో..


ఎల్లారెడ్డిలో.. మున్సిపల్ కమిషనర్ మహేశ్ కుమార్


లింగంపేటలో..

సాక్షి నెట్‌వర్క్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలు, రజక సంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చేసిన పోరాటలను గుర్తు చేశారు. ఆమెను యువత, మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకల ఐలమ్మ అని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు.


లింగాపూర్‌లో..


మాచారెడ్డిలో..


నిజాంసాగర్‌లో..


దోమకొండలో..

కలవారి కోడలు ఉయ్యాలో..


గాంధారి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..


తాడ్వాయి మండలం కరడ్‌పల్లిలో..


పిట్లం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


లింగంపేట నాగన్నగారి బావి వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సాక్షి నెట్‌వర్క్: కలవారి కోడలు ఉయ్యాలో.. కనకమహాలక్ష్మి ఉయ్యాలో.. కడుగుతున్నది పప్పు ఉయ్యాలో..కడవల్లో పోసి ఉయ్యాలో.. అంటూ బతుకమ్మ పాటలతో జిల్లాలో మహిళలు హోరెత్తించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను పేర్చి ఆడుతూ సంబురాలు చేసుకున్నారు. అనంతరం స్థానికంగా ఉన్న నీటి కుండీలు, చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.


బిచ్కుందలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో..


బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో..


ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో..